నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT
# ఆదిలాబాద్
గురువారం 23 నవంబర్ 2023 THURSDAY, NOVEMBER 23, 2023 | ADILABAD | పేజీలు PAGES : 8

## కాంగ్రెసోళ్లకు మా ఆడోళ్ల గోస తగుల్తది..



తాంసి, నవంబర్ 22 : నా పేరిట ఐదెకరాల వ్యవసాయ భూమి ఉంది. యేటా పత్తి, సోయా, కంది వేస్తా. చేలకు బోరు బావి ద్వారా నీరందిస్తా. కాంగ్రెస్ పాలనలో ఏడు గంటల కరంటని ఇచ్చేటోళ్లు. ఇందులో మూడు గంటలు పగలు, నాలుగు గంటలు రాత్రి ఇచ్చేవాళ్లు. రాత్రిపూట మాత్రమే త్రీఫేజ్ కరెంటు ఇవ్వడంతో చేలకు నీరందించడానికి అవస్థలు పడేవాళ్లం. భయం భయంగా వెళ్లి నీరు పెట్టేది. గిప్పుడేమో మళ్లా కాంగ్రెసోళ్లు మూడు గంటలే సాలంటున్నరు. అప్పుడే నాలుగు గంటలు సరిపోలేదు. గిప్పుడు ఎలా సాలుతదని అంటున్నరో అర్థం కావడం లేదు. నేను 3 హెచ్‌పీ మోటర్‌తో చేనుకు పారకం అందిస్తా. నాకు 10 హెచ్‌పీ మోటర్ ఎందుకు? గిప్పుడు నాకున్న మోటర్‌ను తుక్కుకు అమ్మి, లచ్చ రూపాలు పెట్టి పెద్ద మోటర్ కొనాల్నా. కాంగ్రెసోళ్లు మాట్లాడితే అర్థం ఉండాలి. దీనంతటి కంటే కేసీఆర్ 24 గంటల ఉచిత కరెంటు బాగున్నది.

**- దుబ్బాకుల పార్వతి, మహిళా రైతు, బండల్ నాగపూర్, తాంసి మండలం**

## యేడాది తిరిగితేనే పట్టా అయింది..



తాంసి, నవంబర్ 22 : నా పేరిట ఐదెకరాల వ్యవసాయ భూమి ఉంది. మా తండ్రి నుంచి వచ్చిన భూమి కావడంతో నా పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నా. అప్పటికీ ధరణి లేదు. నా పేరిట పట్టా కావడానికి యేడాది పాటు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగిన. పట్వారీ దగ్గరికి పోతే ఎమ్మార్వో దగ్గరకు అని తిప్పుకున్నరు. చివరకు చేతులు తడిపితేనే నాపేరిట భూమి పట్టా అయింది. ధరణి వచ్చిన తర్వాత మా ఏరియాలోని వాళ్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నాం రమ్మంటే వెళ్లా. అరగంటలోనే రిజిస్ట్రేషన్ అయిపోయింది. నేను ఆశ్చర్యానికి గురయ్యా.

**- ముత్యాల దేవమ్మ, మహిళా రైతు, ఖోడద్**

.. మధ్యపేజీలో



# ..ఎందుకివ్వాలి ఒక్క చాన్స్

## గిప్పటికే పదకొండు సార్లిచ్చి నిండా మునిగినం..

.. మధ్యపేజీలో

- ఏం ఒరుగబెట్టిన్రు.. మమ్మల్ని అప్పల పాలు జేసిన్రు..
- ఎవుసం వదిలేసి కుటుంబం అంతా కూలీలుగా మారినం..
- గిప్పుడేమో మళ్లా మూడు గంటల కరెంటని వస్తున్నరు..
- 10 హెచ్‌పీ మోటర్లు పెడితే లచ్చ ఖర్సయితది.. మీరిస్తరా..
- కాంగ్రెస్ నాయకులను ప్రశ్నిస్తున్న రైతన్నలు..

**'కాంగ్రెస్ నాయకులూ..** ఒక్క చాన్స్.. ఒక్క చాన్స్ ప్లీజ్ అంటూ వంగి వంగి దండాలు పెడుతున్నరు. ఒక్కసారి గతం గుర్తు చేసుకోండి.. గిప్పటికే పదకొండు సార్లు ఇచ్చాం.. ఏం వెలుగబెట్టిన్రు. మాకు ఒక్క పనిజేయలే. అసలు పట్టించుకోలే. పైగా కక్ష గట్టి ఎరువులు, విత్తనాలు, సామగ్రి ధరలు పెంచి అప్పులపాలు జేసిన్రు. కోలుకోలేని దెబ్బతీసిన్రు. ఎవుసం అంటేనే విరక్తి చెందేలా చేసిన్రు. ఏడు గంటల కరెంటిచ్చి సావులకు కారణమైన్రు. గిప్పుడేమో ఎలచ్చన్లు వచ్చినయని మూడు గంటలే సరిపోతదని సన్నాయి రాగాలు పలుకుతుండ్రు. అసలు మీది ఎద్దు, ఎవుసం తెలిసిన ముఖమేనా.. కేసీఆర్ సారు 24 గంటలు ఉచితంగా కరెంటివ్వడంతో వ్యవసాయం పండుగైంది. ప్రతి ఇల్లు ధాన్యపురాశులతో కళకళలాడుతున్నది. ఇగ, మనం వాడేది 3,5 హెచ్‌పీ మోటర్లే. మీరేమో 10 హెచ్‌పీ పెట్టుకోమంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు మన వద్ద ఎవుసానికి ఎక్కడైనా వాడుతున్నరో చూపించుర్రి. దానితో నష్టాలు తెలుసా? పెట్టుకోమనంగనే సరిపోతదా.. అవగాహన లేకుండా ఇంకోసారి మాట్లాడితే తగిన గుణపాఠం చెబుతాం.. మీరు గెలిచేది లేదు.. సచ్చేది లేదు..' అని రైతన్నలు కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరుగుతున్నరు. ఈ క్రమంలో 'నమస్తే' ప్రత్యేక కథనం రైతుల అభిప్రాయాలతో..

**- ఆదిలాబాద్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ)**

# కాంగ్రెస్ 'కాలం'.. పదేండ్లు వెనక్కే..

## కౌలుదారు 'కాలమ్'తో రైతులకు అరిగోస తప్పదు..

- అధికారులు, కోర్టుల చుట్టూ తిరిగే దుస్థితి మళ్లీ రావొద్దు..
- రైతుల తలరాతలు మార్చే హక్కు ఇంకొకడికి ఎందుకియ్యాలే..
- పైరవీలు, కొట్లాటలు, గొడవలు మాకెందుకు?

**'కాంగ్రెస్ 'కాలం' వస్తే..** ధరణి రద్దయితది. డిజిటల్ రికార్డులు మాయమై రాత పుస్తకాలు ప్రత్యక్షమైతయ్. 31 కాలమ్స్ వస్తయ్. మళ్లా పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తది. ఎవరు లంచమిస్తే వారి పేరుమీద భూములు పట్టాలైతయ్. రాత్రికి రాత్రే కౌలుదారు భూ యజమానిగా మారుతడు. ఈ విషయం భూ యజమానికి తెలియకుండానే జరిగిపోతది. ఇగ, కొట్లాటలు, గొడవలు మొదలై పల్లెలు రక్తపాతమవుతయ్. పైరవీకారులు పుట్టుకొస్తరు. పొలం పనులు వదిలి పెట్టి ఆఫీసులు, దళారుల చుట్టూ తిరగడానికే సరిపోతది. పదేండ్లు వెనక్కి వెళ్తం.' అని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. కాంగ్రెసోళ్లు ధరణిని రద్దు చేస్తే మేం వారి భరతం పడుతామని, బుద్ధి చెప్పి తీరుతామని శపథం చేస్తున్నరు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితోనే భూములకు రక్షణ ఉందని హ్యాపీగా తెలుపుతున్నరు.

**- ఆదిలాబాద్, నవంబర్ 22(నమస్తే తెలంగాణ)**

.. లోపలి పేజీల్లో

సోనాల మార్కెట్‌లో డప్పు కొడుతూ ప్రచారం చేస్తున్న బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

# బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం

- అభ్యర్థులకు మంగళ హారతులు, పూలవర్షంతో స్వాగతం
- పల్లెల్లో ఉత్సాహంగా కొనసాగుతున్న ప్రచార పర్వం
- బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- ఈవీఎంలో కారు గుర్తు చూపిస్తూ ఓటు వేయాలని అభ్యర్థన



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న





కడెం : లింగాపూర్‌కు చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న జాన్సన్‌నాయక్